
అడిక్‌మెట్‌లో మాజీ ఎమ్మెల్సీ సలీం నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్, ముఠా జైసింహ


భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన్ ఇంట్లో షీర్‌కుర్మా తింటున్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి


మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్‌తో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నేతలు


భోలక్‌పూర్ బడీమసీదు వద్ద బీఆర్ఎస్ నేత అబేద్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ, శ్రీనివాస్‌రావు తదితరులు


ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ అహ్మద్‌తో సీనియర్ నేతలు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ఎడ్ల హరిబాబు యాదవ్ తదితరులు


ముషీరాబాద్ బడీమసీదులో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

రంజాన్ వేడుకలను ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకున్నారు. ముషీరాబాద్ భోలక్‌పూర్‌లోని బడీ మసీదులో, అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన సామూహిక ప్రార్థనల్లో వేలాది మంది ముస్లింలు పాల్గొన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నేతలు మసీదుల వద్ద ముస్లింలను కలిసి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

- (ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం)


అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పద్మావతి డీపీరెడ్డి, పులి జగన్ తదితరులు


ఎండీ మహమూద్‌కు రంజాన్ శుభాకాంక్షలు చెబుతున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ తదితరులు


మాజీ మంత్రి మహమూద్ అలీని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్యామ్ తదితరులు


రంజాన్ వేడుకల్లో బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు మహ్మద్ జహంగీర్, ఖదీర్‌తో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ తదితరులు


ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేత మజార్ హుస్సేన్, డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ


బీఆర్ఎస్ నేత సయ్యద్ అహ్మద్ భక్తియార్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, అరుణ్‌కుమార్


విద్యానగర్‌లో మహ్మద్ ఖదీర్‌తో బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, నాయకులు


ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ నేత ఎండీ మోహిన్‌ను ఆలింగనం చేసుకుంటున్న బీఆర్ఎస్ నగర నాయకుడు శ్రీధర్‌చారి


నల్లకుంటలో జాకీర్, మహ్మద్‌పాషా గౌస్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్


అంజుమన్ వీధిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌యాదవ్


రిసాలబస్తీలో ముక్తార్ హుస్సేన్‌ను ఆలింగనం చేసుకుంటున్న రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసులు లక్ష్మీనాయక్, రాజశేఖర్, టీడీపీ నేతలు


లలితానగర్‌లో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు సాయికృష్ణ యాదవ్ తదితరులు


కవాడిగూడలో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగేష్ ముదిరాజ్ తదితరులు


డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కిట్‌లను పంపిణీ చేస్తున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ


భోలక్‌పూర్ బడీమసీదు వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించిన డీసీపీ శిల్పావల్లి, సీఐ రాంబాబు, ఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది


సమావేశంలో మాట్లాడుతున్న పి.సాయిబాబా

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి

రాంనగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): నగర శివారు ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకులను అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులకు కేటాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రాంతాన్ని బట్టి ఒక్కో ట్యాంకర్‌కు రూ.500 నుంచి రూ. 5 వేల వరకు వసూలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతిని కట్టడి చేయడంతో పాటూ తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిషోర్, పి.బాల్‌రాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తదితరులు

3న దొడ్డి కొమురయ్య జయంతి సభ

రాంనగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): వెట్టిచాకిరిపై తిరగబడ్డ ఫిరంగి దొడ్డి కొమురయ్య 98వ జయంతి సభ ఏప్రిల్ 3న ఉదయం 11 గంటలకు సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తెలిపారు. సోమవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ వాగ్గేయకారుడు గోరటి వెంకన్న, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, విమలక్క, ఎస్.వినయ్‌కుమార్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి వెంకటేశ్వర్లు, రాజేందర్‌రెడ్డి, దొడ్డి రమేష్, గనం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను చించివేసిన వారిపై చర్యలు తీసుకోండి

● నల్లకుంట పోలీసులకు బీజేపీ నేతల ఫిర్యాదు

రాంనగర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని అడిక్‌మెట్ డివిజన్‌లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నల్లకుంట పోలీసులకు బీజేపీ నేతలు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్, నాయకులు శేషసాయి, కౌండిన్యప్రసాద్ మాట్లాడారు. రాజకీయ కక్షతోనే తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని అన్నారు. సీసీ ఫూటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేష్, జగదీష్, వంశీ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం కోసమే జేఏసీ

● విశారాదన్ మహారాజ్


సభలో అభివాదం చేస్తున్న డాక్టర్ విశారాదన్ మహారాజ్, జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ప్రొఫెసర్ రామయ్యాయాదవ్ తదితరులు

రాంనగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం కోసమే తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఏర్పాటు చేస్తున్నట్లు ధర్మ సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ సమన్వయకర్త డాక్టర్ విశారాదన్ మహారాజ్ పేర్కొన్నారు. సోమవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో జరిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీల జేఏసీ ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యం స్థాపించడానికి జేఏసీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, రాజ్యాధికారమే ఎజెండాగా ఈ జేఏసీ పనిచేస్తుందన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ రాజ్యాంగపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్ని రంగాలలో జనాభా ప్రకారం తగిన వాటాను అగ్రకుల పాలకులు ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజ్యాధికారం వస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని అన్నారు. జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ ఫలాలు అందాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రామయ్యాయాదవ్ మాట్లాడుతూ నిధుల కేటాయింపులో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన వాటాను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో బీసీ సంఘాల నేతలు దాసోజు లలిత, అశోక్, రాంబాబునాయక్, దాసుసురేష్, తెలంగాణ విఠల్, నాగం కుమారస్వామి, ప్రొఫెసర్ మురళీమనోహర్, డాక్టర్ పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలి

● కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు

రాంనగర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల వేలాన్ని తక్షణమే ఆపాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో ఎస్ఎఫ్ఐ నాయకుడు నవీన్ మరికొందరు విద్యార్థులకు తీవ్రమైన గాయాలయ్యాయని పేర్కొన్నారు. తక్షణమే హెచ్‌సీయూ భూముల అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, యూనివర్సిటీ విద్యార్థి, అధ్యాపక సంఘాలతో చర్చ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుంది


బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

గోల్నాక, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పేదలకు రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం ఇచ్చే పథకం చరిత్రలో నిలిచిపోతుందని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీర్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు రేషన్‌షాపుల ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేస్తే వాటిని తినలేక బయట వ్యక్తులకు అమ్ముకొని వచ్చిన డబ్బులతో ఒకపూట తిని కడుపులు మాడ్చుకున్న వారు ఎందరో ఉన్నారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

● భార్య, ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు

కుషాయిగూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బస్సును ఓవర్‌టేక్ చేస్తూ వేగంగా దూసుకువచ్చిన ఇన్నోవా కారు ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న ఓ కుటుంబం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కుటుంబ యజమాని అక్కడికక్కడే మృతి చెందగా.. అతని భార్య, పిల్లలు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ బి.రవికుమార్ వివరాలను వెల్లడించారు. చర్లపల్లిలో నివసించే కొండెపాటి పుల్లారావు(32) సోమవారం సాయంత్రం భార్య మల్లీశ్వరి(30), కుమారులు రుత్విక్(8), రాజేష్(6)లతో కలిసి అశోక్‌నగర్ నుంచి చర్లపల్లి వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యలో ఓ కారు ముందు వెళ్తున్న బస్సును ఓవర్‌టేక్ చేస్తూ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న వీరి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో పుల్లారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేస్తామని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

● గౌరీశంకర్‌కు సన్మానం



మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా సభ్యత్వ నమోదు కో-కన్వీనర్‌గా పనిచేసిన గౌరీశంకర్ జిల్లాలో రికార్డు స్థాయిలో 2,500 క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేశారు. ఇందుకు గానూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, నాయకులు సదానంద్ ముదిరాజ్, దివాకర్, సంజయ్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

- రాంనగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి)


రాగావధానం చేస్తున్న అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్, తదితరులు

ఆకట్టుకున్న స్వర రాగావధానం

చిక్కడపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సిలికానాంధ్ర సంస్థ వారి ఉగాది వేడుకల్లో భాగంగా సోమవారం ప్రముఖ సంగీత విద్వాంసులు గరికిపాటి వెంకట ప్రభాకర్ స్వరరాగావధానం కార్యక్రమం అద్భుతంగా జరిగింది. పృచ్ఛకులు వివిధ అంశాల ప్రశ్నలకు అలవోకగా గానం చేస్తూ అవధాని గరికిపాటి వెంకట ప్రభాకర్ సమాధానాలు ఇస్తుండడంతో ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిభొట్ల ఆనంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం స్వర రాగావధానానికే తలమానికమైందని పేర్కొంటూ అవధాని ప్రభాకర్‌ను ప్రశంసించారు. ప్రముఖ సాహితీవేత్త డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈసందర్భంగా ప్రభాకర్, పృచ్ఛకులను సన్మానించారు.

4న శ్రీ అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ

చిక్కడపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): త్యాగరాయగానసభ ప్రాంగణంలో ఏప్రిల్ 4న శ్రీ అభయ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రముఖ రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ సూచన మేరకు శృంగేరి పండితుల సమక్షంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తామని తెలిపారు. కృష్ణ శిలతో నిర్మితమైన ఆలయంలో రెండున్నర అడుగుల అభయ గణపతి భగవానుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రాణప్రతిష్ఠ చేస్తామని ఆయన తెలిపారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

చిక్కడపల్లి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): హిందువులు, ముస్లింలు తమ మండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని చిక్కడపల్లి పోలీస్ సబ్ డివిజన్ ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్, పీఎస్ ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం వారు మాట్లాడుతూ శ్రీరామనవమి, హనుమాన్ జయంతి తదితర పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఎలాంటి సమస్యలు వచ్చినా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

హనుమాన్ ఆలయంలో గణపతిపూజ

చిక్కడపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ అంజనేయస్వామి ఆలయం పునర్‌నిర్మాణం అనంతరం ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం మంటపారాధన, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం తదితర కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయం ఎదుట చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.